వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండ చూడాలి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడటౌన్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, పక్కన మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ, జనవరి 24: రానున్న వేసవికాలంలో నియోజకర్గంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అధికారులను ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం అవంతీపురంలోని మిషన్ భగీరథ ప్లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, మిషన్ భగీరథ ద్వారా నీరు సరిగా రాకపోవడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పరిశుభ్రమైన తాగునీటిని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ వంశీకృష్ణ, పాపారావు, డీఈ సంపత్‌కుమార్, అస్వర్, పాల్గొన్నారు.

మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దాలి

మిర్యాలగూడటౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి అడిషనల్ కలెక్టర్ హేమంత్‌పాటిల్, ఆర్డీఓ చెన్నయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని వీధిలైట్లు, మురుగు కాల్వలు, రోడ్లు, డ్రైనేజీలను శుభ్రంగా ఉండేవిధంగా చూడాలని అన్నారు. నల్లగొండ రోడ్డులోని ఈద్గా వద్ద ప్రహరీ నిర్మించాలని కోరారు.గత ప్రభుత్వంలో నిలిచిపోయిన పనులను పూర్తిచేయాలన్నారు. కరెంట్ సమస్యలను పరిష్కరించాలని,స్ట్రీట్‌లైట్‌లను ఆవసరం ఉన్నచోట వేయించాలని కోరారు. చైర్మన్ తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ త్వరలో శానిటేషన్ విభాగాన్ని ప్రక్షాళన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్,మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, డిప్యూటీడీఎంహెచ్ఓ కేసా రవి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్టీసీలో డ్రైవర్స్ డే

నల్లగొండలో మాట్లాడుతున్న డీఎం రామ్మోహన్

మిర్యాలగూడటౌన్, జనవరి 24: మిర్యాలగూడ డిపోలో బుధవారం డ్రైవర్స్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. డ్రైవర్లు ఏకాగ్రతతో బస్సు నడపాలని సూచించారు. అనంతరం 30 ఏండ్ల విధి నిర్వహణలో ప్రమాదరహిత డ్రైవర్‌గా గుర్తింపు పొందిన గుండు వెంకన్నను శాలువాతో సన్మానించారు. డీఎం పాల్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ వెంకన్నను ఆదర్శంగా తీసుకోని సంస్థ ప్రతిష్ట పెంచాలని కోరారు. కార్యక్రమంలో సీఐ సంధ్యారాణి, ఎంఎఫ్ యాదగిరి సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ డ్రైవర్లకు సన్మానం

నల్లగొండ సిటీ : ఆర్టీసీ డ్రైవర్లు నిబద్ధతతో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ డ్రైవింగ్ చేస్తారని ఎంవీఐ సాయి ప్రసాద్, డీఎం రామ్మోహన్ రెడ్డి కొనియాడారు. డ్రైవర్స్ డే సందర్భంగా నల్లగొండ రీజియన్ ట్రైనింగ్ సెంటర్‌లో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ డ్రైవర్లకు గులాబీ పూవ్వు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రవాణా, ఆర్టీసీకి అవినాభావ సంబంధం ఉందని పేర్కొన్నారు.

● నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి డిపోలో బుధవారం డ్రైవర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకటమ్మ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లు పి. సత్తయ్య, ఎంఎస్ రెడ్డికి గులాబీ పూవ్వు ఇచ్చి శాలువా తో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ నర్సింహ, ఎన్‌హెచ్ యాసిన్ అలీ, ఎంవీ చారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో ఉత్తమ డ్రైవర్‌కు సన్మానం

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు : బుసిరెడ్డి పాండురంగారెడ్డి

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

గుర్రంపోడ్, జనవరి 24 : మండలంలోని పోచంపల్లి శ్రీ జ్ఞాన సరస్వతి గ్రంథాలయం 3వ వార్షికోత్సవం బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు గ్రంథాలయ ప్రాముఖ్యతను వివరించి, విద్య ఆవశ్యకతను తెలిపారు. అనంతరం అండర్ -19 క్రికెట్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారిణి స్రవంతికి బుసిరెడ్డి ఫౌండేషన్ స్కాలర్ షిప్ అందజేశారు. అనంతరం పోచంపల్లి జడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేశారు.కార్యక్రమంలో తుమ్మలూరి వెంకటరెడ్డి (భవిత విద్యాసంస్థలు, నల్లగొండ), పోచంపల్లి సర్పంచ్ గుత్తా తిరుమల్ రెడ్డి, తిరుమలగిరి(సాగర్) వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక గ్రామ పంచాయతీల కోసం ఏకగ్రీవ తీర్మానం

సమావేశంలో పాల్గొన్న అధికారులు,ప్రజాప్రతినిధులు

గుర్రంపోడు, జనవరి 24 : గుర్రంపోడు మండలంలోని పల్లిపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో గల బ్రాహ్మణగూడెం, కొనాయిగూడేన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. పల్లిపహాడ్ నుంచి విడిపోయి గ్రామాలను మరింతగా అభివృద్ధి చేసుకుంటామని బ్రాహ్మణగూడెం, కొనాయిగూడెం గ్రామాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తీర్మానం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి మణిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్,ఇన్‌చార్జి ఎంపీఓ , సర్పంచ్ బద్రి యాదయ్య, ఉప సర్పంచ్ కట్టెబోయిన విజయ్,నాయకులు రామగిరి చంద్రశేఖర్ రావు, వజ్జ ధనంజయ్, నర్ర నర్సింహ, కట్టెబోయిన రాంబాబు, కుంచపు శంకర్,గోన శంకర్‌రావు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

28న శాలిగౌరారంలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా స్థాయి సమావేశం

నకిరేకల్, జనవరి 24 : ఈ నెల 28న శాలిగౌరారంలో టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా విస్తృత స్థాయి కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి తెలిపారు. నకిరేకల్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారంఆ సంఘం సమావేశం పోస్టర్‌ను ఆవిష్కరించారు కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. నర్సింహమూర్తి, కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : 28న శాలిగౌరారంలో నిర్వహించే జిల్లా టీఎస్‌యూటీఎఫ్ విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షుడు బక్క శ్రీనివాసాచారి కోరారు. యాద్గార్‌పల్లి హైస్కూల్‌లో బుధవారం సమావేశ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యాదర్శి ఆడావత్ చిన వెంకన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి శ్రీనివాసులు , మల్లిరెడ్డి ప్రతాపరెడ్డి ,హైచ్‌ం బాలు, వెంకటయ్య, శ్రీశైలం, ప్రశాంతి, హరిణి పాల్గొన్నారు.

బెల్ట్‌షాపుల మూసివేతతోనే గ్రామాల అభివృద్ధి

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ● పలు మండలాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం, శంకుస్థాపన

మునుగోడు: ఊకొండిలో పంచాయతీ భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, జనవరి 24 : గ్రామాల్లో బెల్టుషాపుల మూసివేతతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయనిఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఊకొండి గ్రామంలో కొత్తగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో మహిళా తల్లుల కోరిన మాట ప్రకారమే బెల్టు షాపుల మూసివేత నిర్ణయమన్నారు. కార్యక్రమంలో బుచ్చమ్మ మహిళ తన కుమారులు తాగుడుకు బానిసలయ్యారని కన్నీరు మున్నీరుగా విలపించడంతో వెంటనే ఎమ్మెల్యే అక్కడికక్కడే గ్రామస్తులతో బెల్ట్‌షాపులు మూసివేయాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు కొంపెల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.30 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఫౌండేషన్ చెర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మీరాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. మరో మూడు తరగతి గదులకు ప్రారంభోత్సవం చేశారు. అంతకు ముందు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దంపతులకు గ్రామస్తులు,విద్యార్థులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు,జాల వెంకటేశ్వర్లు, నడంపెల్లి యాదయ్య, నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, భీమనపల్లి సైదులు, అనంత లింగస్వామి గౌడ్, పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలతో కలిసి ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేశారు.

మునుగోడు పీహెచ్‌సీ తనిఖీ

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవలు ఏ విధంగా ప్రజలకు అందుతున్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆసుపత్రి స్థాయిని పెంచాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా మార్చుకుందామన్నారు. అనంతరం పీఆర్‌టీయూ మునుగోడు శాఖ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు.

పంచాయతీ భవనం ప్రారంభం

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురంలో కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ప్రారంభించారు.లెంకలపల్లిలో రూ.20 లక్షల నిధులతో నిర్మిస్తున్న ప్రైమరీ హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కొట్టాల గ్రామంలో సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, సర్పంచులు కొట్టం కవితాయాదయ్య, జంగిలి లక్ష్మీప్రసన్నా రవి, పాక నగేశ్ యాదవ్, ఎంపీటీసీలు ఊరిపక్క సరితానగేశ్ ,ఏర్పుల శ్రీశైలం,సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

చెత్తకుప్పలో శిశువు

కొండమల్లేపల్లి, జనవరి 24 : అప్పుడే పుట్టిన మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు చెత్తకుప్పలో పడేశారు. ఈ ఘటన హృదయ విదారక సంఘటన మండల కేంద్రంలోని నడిబొడ్డున గల వాసవీ బజార్‌లో బుధవారం జరిగింది. చెత్తకుప్పలో శిశువు ఎడుస్తున్న శబ్దం రావడంతో స్థానికులు వెళ్లి చూడగా శిశువు చెత్తకుప్పలో ఉండడంతో వెంటనే వారు అంగన్‌వాడీలకు సమాచారం అందించారు. వారు ఘటన స్థలానికి పరిశీలించగా శిశువు ప్రాణాలతో ఉండడంతో వారు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ వీరబాబు అక్కడికి చేరుకుని పరిశీలించారు. శిశువును వైద్యం నిమిత్తం దేవరకొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి శిశువుకు ఆక్సిజన్ అందడం లేదని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిలోఫర్ పిల్లల ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బోడిగె లక్ష్మీశ్రీ శంకర్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్లు కోట్ల శోభ, బూడిద జ్యోతి, మహిళ మండలి అధ్యక్షురాలు ధనమ్మ, ఆయా మాణిక్యమ్మ, కుంభం యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

విద్యతోనే బాలికలకు ఉజ్వల భవిష్యత్ : కలెక్టర్ హరిచందన

బాలికా దినోత్సవంతో భాగంగా చిన్నారిని సన్మానిస్తున్న కలెక్టర్ హరి చందన

నల్లగొండ, జనవరి 21: బాలికలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్ లభిస్తున్నదని కలెక్టర్ హరి చందన దాసరి సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఉదయాదిత్య భవన్‌లోబుధవారం ఆడపిల్లను రక్షిద్దాం-ఆడపిల్లను చదివిద్దాం అనే నినాదంతో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగాజ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు అందరూ చదువు కోవడంతో పాటు అందరూ చదువుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి మాట్లాడుతూ సమాజంలో బాలికల రక్షణ, సంరక్షణ, హక్కులు, వైద్యం, విద్య, పోషకాహారం, నివాసం, సామాజిక, న్యాయ అంశాలపై అవగాహన కలిగించారు. చివరిలో బాలికల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 31 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రం, మోమొంటోలతో బహూకరించారు. కార్యక్రమంలో మహిళా,శిశు, దివ్యాంగుల,వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణ వేణి, డీఎంహెచ్ఓ కొండల్ రావు, ఎస్ఐ అంజలి పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ తో కలిసి ఆయా శాఖల అధికారులతో చేపట్టిన పనుల ప్రగతి, పెండింగ్ పనులుపై సమీక్షించి సూచనలు చేశారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన అంగన్ వాడీ భవనాలు, పీహెచ్‌సీ సబ్ సెంటర్ భవనాలు నిర్మాణ పనులు ప్రగతి సమీక్షించారు. మంజూరైన పనులు ఇప్పటివరకు మొదలు పెట్టని పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. సమావేశంలో పీఆర్ ఏఈ తిరుపతయ్య, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ రాజేశ్వర్ రెడ్డి, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఈఈ విరూపాక్ష, జడ్పీసీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, డీపీఓ విష్ణు వర్ధన్ రెడ్డి, సీపీఓ బాలశౌరి, డీఎంహెచ్ఓ కొండల్ రావు ఉన్నారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

నల్లగొండలో అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ తూముల నిర్మల

నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్: జాతీయ బాలికా దినోత్సవం బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో అంగన్‌వాడీలు ర్యాలీలు నిర్వహించి అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు. కస్తూరిబా కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఆడపిల్లలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు ,ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సంపత్

సంపత్

హాలియా, జనవరి 24 : అండర్- 19 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు పెద్దవూర మండలం కేకే తండాకు చెందిన సంపత్ ఎంపికై నట్లు ఆయన కోచ్ ఆవుల చంద్రశేఖర్ బుధవారం తెలిపారు. ఈ నెల 24 నుంచి 28 వరకు కర్ణాటకలో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు రాష్ట్ర జట్టుకు సంపత్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఆయన తెలిపారు. సంపత్ నల్లగొండ ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ సంవత్సరం చదువుతున్నట్లు చెప్పారు.

నేడు డయల్ యువర్ డీఎం

మిర్యాలగూడటౌన్: ఆర్టీసీ డిపో గురువారం డయల్ యువర్ డీఎం నిర్వహించనున్నట్లు డీఎం పాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 11గంటల వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు 9959226308 నంబర్‌కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు,అభిప్రాయాలను తెలపాలని కోరారు. కాగా జాన్‌పహాడ్ ఉర్సుకు మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి 20 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డీఎం పాల్ బుధవారం ఒకప్రకటనలో తెలిపారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి

● ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి

మర్రిగూడ,జనవరి 24 : వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి సూచించారు. స్థానిక ప్రభుత్వ దవాఖానను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యుల హాజరు రిజిస్టర్, ఓపీ వివరాలను పరిశీలించారు. వైద్యుల గైర్హాజరుపై డాక్టర్ శంకర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు అనారోగ్య సమస్యతో మండలం నలు మూలలా నుంచి హాస్పిటల్‌కు రోజుకు వందకు పైగా పేషెంట్లు వస్తున్నారని వెల్లడించారు. విధులకు డుమ్మా కొడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఆయన వెంట మెడికల్ అధికారి దీపక్, సూపర్‌వైజర్ ప్రసాద్ కొంపెల్లి నాగరాజు గౌడ్ ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

బహుమతులు అందజేస్తున్న కరుణాకర్‌రావు

గుర్రంపోడ్, జనవరి 24 : యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు వెలగపురి కరుణాకర్ రావు అన్నారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మండలంలోని నడికూడ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ క్రీడాపోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ పోటీల్లో జిల్లా నుంచి 30 జట్లు పాల్గొన్నాయని అందులో గుర్రంపోడ్ మొదటి స్థానం, నడికూడ యూత్ రెండో స్థానం, నడికూడ అంబేద్కర్ యూత్ మూడో స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు టంగుటూరి సాయి, టంగుటూరి సురేశ్, నరేశ్, మజీద్ ,లతీఫ్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎండీ సత్తార్, ఎంపీటీసీ కలకొండ అనితాకల్యాణ్, ఉప సర్పంచ్ మాదనబోయిన అరుణాకేశవులు, నాయకులు టంగుటూరి సాగర్, దాసరి సైదులు, అంజి, సైదులు, నరేశ్, నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

'వినియోగదారులకు ఉత్తమ సేవలందించడమే లక్ష్యం'

సదస్సులో మాట్లాడుతున్న ప్రభాకర్‌రావు

మిర్యాలగూడ రూరల్, జనవరి 24 : వినియోగదారులకు ఉత్తమమైన సేవలందించడమే ట్రాయ్ లక్ష్యమని ఆసంస్థ కాగ్ సభ్యుడు రావూరి ప్రభాకర్‌రావు అన్నారు మండల సమైక్య కేంద్రంలోబుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వినియోగదారుల హక్కుల కోసం 1997 సంవత్సరంలో టెలికం రెగ్యులేటరీ అథారిటీ యాక్టు తీసుకొచ్చారని తెలిపారు. టెలికం రంగంలో ప్రపంచంలోనే భారతదేశం రెండవస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు ఇబ్బందులు కలిగినప్పుడు ఎలా ఫిర్యాదు చేయాలి, వ్యాపార ప్రకటనలు,ఎస్ఎంఎస్ ని యంత్రించే ఆంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఓ డీఎస్ బెనర్జీ, ఏపీఎం కృష్ణమూర్తి, శేషయ్య మండల సమాఖ్య సైదమ్మ పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

మాట్లాడుతున్న రవి

● బీజేపీ నేత పాలకూరి రవి

నల్లగొండ, జనవరి 24 : రైతు బంధు డబ్బులు వెయ్యకుండానే వేశామని అబద్దాలు చెప్పడంతో పాటు వేయ లేదు అన్నవారిని చెప్పుతో కొట్టాలి అన్న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాల ని బీజేపీ నాయకుడు పాలకూరి రవి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు బంధు వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు వెయ్యలేదని ప్రశ్నించారు. మంత్రి స్థాయిలో ఉండి అడ్డగోలు మాట్లాడటం సరికాదన్నారు. శాలిగౌరారం : రైతు బంధు రావట్లేదని అడిగితే చెప్పు తీసుకోని కొట్టమని సలహాలు ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆమ్ ఆద్మీ పార్టీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యంపల్ల పురుషోత్తంరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

హన్మంత్ చంద్రన్నకు ఘన నివాళి

చంద్రన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, జనవరి 24 : దివంగత మాజీ సర్పంచ్ హన్మంత్ చంద్రన్న 19 వర్థంతిని బుధవారం దేవరకొండ పట్టణంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ చంద్రన్న ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మారుపాకుల అరుణా సురేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు టీపీఎన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేశ్‌గౌడ్, వృద్ధ రమేశ్‌నాయక్, ముత్యాల సర్వయ్య, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటీ పాల్గొన్నారు.

జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

కేతేపల్లి : రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు,ఫౌండేషన్ ప్రతినిధులు

కేతేపల్లి, జనవరి 24 : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జీఎంఆర్ వరలక్ష్మి గ్రూప్ ఆధ్వర్యంలో అపోలో టైర్స్ ఫౌండేషన్ సహకారంతో మండలంలోని కొర్ర పహాడ్ గ్రామ శివారులో 65 వ నంబరు జాతీయ రహదారిపై టోల్‌ప్లాజా వద్ద బుధవారం ట్రక్ డ్రైవర్లకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా బీపీ, షుగర్, టీబీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు.అలాగే కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్నవారికి అద్దాలను పంపిణీ చేశారు రోడ్డు భద్రతా నియమాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీఎల్. సాయికుమార్, ఆర్ఈ మాల్యాద్రి, ఎన్‌హెచ్ఏఐ అధికారి సతీశ్, రాఘవ, రమేశ్, టోల్‌మేనేజర్ శివకుమార్, అపోలో టైర్స్ మేనేజర్ స్వప్న, డాక్టర్ రమా పాల్గొన్నారు.

చెన్నాయిపాలెంలో పశువైద్య శిబిరం

త్రిపురారం, జనవరి 24 : మండలంలోని చెన్నాయిపాలెంలో బుధవారం పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. శిబిరంలో 51 గేదెలకు, 18 దూడలకు నట్టల నివారణ మందులు తాగించుట, రైతులకు గ